మొయినాబాద్ : కేతిరెడ్డిపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

- కాంగ్రెస్, బీజేపోళ్లను ఎట్టి పరిస్థితిల్లో నూ నమ్మొద్దు
- దేశాభివృద్ధిలో తెలంగాణ నం.1
- నాణ్యమైన విద్య కోసం కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం
- పేదలకు నాణ్యమైన విద్యనందించడానికి గురుకులాలు ఏర్పాటు
- సురంగల్‌లో సీసీ రోడ్డు, కేతిరెడ్డిపల్లిలో సీసీ రోడ్డు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులు
- మల్కాపూర్‌లో అభివృద్ధి పనులు
- చేవెళ్లలో స్పోర్ట్స్ స్టేడియం, ఎంపీడీవో నూతన కార్యాలయ భవనం ప్రారంభం
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

ఆకాశమే హద్దుగా.. అభివృద్ధి

చేవెళ్ల రూరల్/చేవెళ్ల టౌన్, అక్టోబర్ 8 : అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు బీటీ, సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డైనేజీ, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం తదితర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, చేవెళ్లలో మినీ స్పోర్ట్స్ స్టేడియం, ఎంపీడీవో నూతన కార్యాలయ భవనం ప్రారంభానికి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఎమ్మెల్యే యాదయ్య, సర్పంచ్‌లు శివారెడ్డి, శైలజలతో కలిసి ప్రారంభించారు. అనంతరం చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఎమ్మెల్యే యాదయ్య ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ శివప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల టీసీ సెల్ అధ్యక్షుడు రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు, కౌకుంట్ల రైతు బంధు సమితి అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్‌జీ, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘని, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్యరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమ్మితే.. గోసపడుతాం

మొయినాబాద్ : ఎన్నికలు సమీపిస్తున్నాయి.. ఓట్ల కోసం మీ ఇండ్ల ముందుకు అందరూ వస్తారు.. కాంగ్రెస్, బీజేపోళ్ల మాటలు నమ్మి మోసపోతే మళ్లీ గోసపడుతామని.. ఎన్నికల ముందు ఎవరు కూడా ఆగమాగం కావద్దని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధి సురంగల్‌లో రూ.25 లక్షలతో వేసిన సీసీ రోడ్డును సర్పంచ్ లావణ్యతో, కేతిరెడ్డిపల్లి గ్రామంలో రూ.1.35 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులను సర్పంచ్ దారెడ్డి శోభ, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీపీ నక్షత్రం, జడ్పీటీసీ శ్రీకాంత్‌లతో కలిసి మంత్రి మహేందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు.

సంక్షేమ సర్కారును మరోసారి గెలిపించాలి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టీఆర్ఎస్ సర్కారును మరోసారి గెలిపించాలని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. ప్రజలు అభివృద్ధి వైపు, సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రానున్నదని ఎంపీ స్పష్టం చేశారు.

దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ

సురంగల్, కేతిరెడ్డిపల్లిలో జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి ఆకాశమే హద్దుగా నిలువడంతో దేశం తెలంగాణ వైపు చూస్తున్నదని పేర్కొన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని చెప్పారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, సంపూర్ణ ఆరోగ్యం కోసం కేసీఆర్ అల్పాహారాన్ని కూడా పెడుతున్నదని పేర్కొన్నారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నదని తెలిపారు.

మరోసారి దీవించి.. ఆశీర్వదించండి

చేవెళ్ల నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే యాదయ్య అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేతో పాటు ఎంపీ రంజిత్‌రెడ్డి కూడా అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరేండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామని.. కాంగ్రెస్‌ను గెలిపించాలని వస్తున్నారని.. కాంగ్రెస్ వాళ్ల మాటలు నమ్మొద్దని సూచించారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్, బీజేపోళ్లు గ్రామాల్లో తిరుగుతూ తమ ఉనికి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యేగా యాదయ్యను, ఎంపీగా రంజిత్‌రెడ్డిని మరోసారి దీవించి.. ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మమ్మ, మాజీ జడ్పీటీసీ అనంతరెడ్డి, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, ఎల్కగూడ సర్పంచ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూఫ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్, ఎంపీటీసీ అర్చన, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు అంజిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, యాదవ మహా సభ జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరియాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, వీఆర్ డీఈ విజయ్‌కుమార్, ఏఈ రమ్య, కార్యదర్శి సుహాసిని పాల్గొన్నారు.

యుద్ధ విద్యలో అపార జ్ఞానాన్ని పెంపొందించుకున్న శివాజీ

ఛత్రపతి శివాజీ యుద్ధ విద్యలో అపారమైన జ్ఞానాన్ని సంపాదించుకొని శత్రువులను తమ నైపుణ్యంతో ఎదిరించిన ధైర్యశాలి అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సురంగల్‌లో సర్పంచ్ లావణ్య, మాజీ ఉపసర్పంచ్ అంజిరెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆదివారం చేవెళ్ల ఎంపీపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం, జడ్పీటీసీ కాలె శ్రీకాంత్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. శివాజీ తన తండ్రి నుంచి యుద్ధ విద్యలను నేర్చుకొని నైపుణ్యాన్ని ప్రదర్శించిన మహనీయుడని పేర్కొన్నారు. గోవులను యథేచ్ఛగా వధిస్తున్న రోజుల్లో శివాజీ గోవులను రక్షించారని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగకుండా అండగా నిలిచి వారిని గౌరవించి పసుపు, కుంకుమలు ఇచ్చి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. శివాజీ అన్ని మతాలను గౌరవించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేటి యువత చరిత్రకారుల విధానాలను అవలంబించాలని సూచించారు. యువత భుజస్కందాలపై దేశ భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. అనంతరం సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు.

అర్హులందరికీ అందుబాటులో పథకాలు

చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎప్పుడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అందుతాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అర్హత కలిగి ఉండి పథకాలు రాకపోతే దరఖాస్తు చేసుకునే విధానం తప్పుగా ఉండవచ్చని.. దరఖాస్తులు సరిగ్గా చేసుకుని పథకాల లబ్ధి పొందాలని ఎంపీ సూచించారు.

నియోజకవర్గంలో సర్వతోముఖాభివృద్ధి

చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గం రాష్ట్ర మంత్రులు కేటీఆర్, సబితారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి సహాయ సహకారాలతో సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. షాబాద్ మండలంలో అనేక కంపెనీలు రావడంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభించే అవకాశం ఉందన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన వారికి ఇండ్లు అందుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయలేదు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ పథకాలను దేశంలోని కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాపీకొడుతున్నారన్నారు. దేశం తెలంగాణ వైపు చూస్తుంటే.. ప్రతిపక్షాలు తమ అసత్య ప్రచారాలతో ప్రజలను వంచన చేస్తున్నాయని మంత్రి మహేందర్‌రెడ్డి మండిపడ్డారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో వేల కోట్లతో అభివృద్ధి సాగుతున్నదన్నారు. 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు ఏ రాష్ట్రంలోనూ అమలు కావడంలేదన్నారు. ఎవరు ఎంత ప్రయత్నించినా ప్రజలు సీఎం కేసీఆర్‌ను మరోమారు దీవిస్తారని, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు.

ఢిల్లీ పార్టీలు మనకు అవసరమా?

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరులో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

మహేశ్వరం : తుమ్మలూరులో వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 8 : ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి కోరారు. ఆదివారం ఉదయం మండల పరిధిలోని సార్లరావులపల్లితండాలో రూ.2.50 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, నూతన గ్రామ పంచాయతీ భవనం, ఫంక్షన్ హాల్‌లను సర్పంచ్ రజితతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.. ఆ పార్టీ అధికారంలోకి వస్తే 3 గంటల విద్యుత్ ఇస్తానని చెపుతుండు.. మీకు 3 గంటలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా, లేక 24 గంటలు ఉచితంగా ఇచ్చే సీఎం కేసీఆర్ ప్రభుత్వం కావాలా అని ప్రజలను ప్రశ్నించారు. గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రూ.200 ఇచ్చిన పింఛన్‌ను సీఎం కేసీఆర్ రూ.2,116 చేశారని చెప్పారు.

కరెంట్, తాగునీరు, ఎరువులు, అభివృద్ధి సంక్షేమ పథకాలను అనుభవిస్తున్న మనం.. తప్పిపోయి కాంగ్రెస్ చేతుల్లోకి పోతే ఆగమాగం కావాల్సి వస్తుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌పై ప్రజలకు నమ్మకం, విశ్వాసం ఉందని చెప్పారు. వందేండ్ల ప్రగతిని సీఎం కేసీఆర్ 10 ఏండ్లలో చేసి చూపించారని తెలిపారు. ఢిల్లీ పార్టీలు మన రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ మరింత అభివృద్ధి చెందేదుకు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రం సీఎం కేసీఆర్ అడ్డా అని.. ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించిన సీఎం కేసీఆర్

అన్ని రంగాల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించినట్లు మంత్రి చెప్పారు. గిరిజనుల ఆత్మ గౌరవం కోసం బంజారాహిల్స్‌లో గిరిజనుల భవనం నిర్మించినట్లు ఆమె తెలిపారు. సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అధికారంలోకి రాగానే వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. 500 జనాభా ఉన్న ప్రతి తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతున్నట్లు తెలిపారు. గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ జంగారెడ్డి, ఎంపీపీ జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శమంత, సర్పంచ్ రజిత, మాజీ సర్పంచ్‌లు గోవర్ధన్‌నాయక్, నర్సింహ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథముదిరాజ్, సాయిలు, రాజశేఖర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జయేందర్ ముదిరాజ్, రైతు విభాగం మండల అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎంపీటీసీలు ఇందిరమ్మ, రాములు, మల్లేశ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్‌నాయక్, యూత్ నాయకుడు కార్తీక్, సర్పంచ్‌లు ఉన్నారు.

మహిళల సంక్షేమానికి సర్కారు కృషి

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి సబితారెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ మహిళలకు బతుకమ్మ చీరలను కానుకగా అందజేస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని సార్లరావులపల్లితండాలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలకు బతుకమ్మ చీరలను ఇవ్వడంతో పాటు నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ మహిళలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు వివరించారు. మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని మంత్రి చెప్పారు.

సార్లరావులపల్లిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి

రాకపోకలు సాఫీగా సాగేలా..

అనాజ్‌పూర్ నుంచి పోల్కంపల్లి వరకు పూర్తయిన రోడ్డు విస్తరణ పనులు

- తుది దశలో ఇబ్రహీంపట్నం-అనాజ్‌పూర్ ప్రధాన రహదారి
- రూ.62కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణతో సులభతరంగా మారిన ప్రయాణం
- సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 8 : గతంలో సింగిల్ రోడ్డు. ఎదురుగా వాహనం వస్తే ఇంకో వాహనం రోడ్డు దిగాల్సిందే. గతుకులు, మలుపులతో నిత్యం ప్రమాదాలు జరిగేవి. సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోట్లాది రూపాయలు మంజూరు చేసి నిర్మించడంతో రోడ్డు ధగధగా మెరుస్తున్నాయి. రాకపోకలు అలసట లేకుండా సాఫీగా సాగేలా రోడ్డు పనులు పూర్తి కావచ్చాయి. ఇబ్రహీంపట్నం నుంచి అనాజ్‌పూర్ వరకు రూ.62కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఉమ్మడి పాలకుల హయాంలో రోడ్డును వెడల్పు చేస్తామని హామీలిచ్చినా అమలుకు నోచుకోలేదు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లను నాలుగులైన్ల రహదారులుగా తీర్చిదిద్దారు. అందులో భాగంగానే ఇబ్రహీంపట్నం నుంచి ఆక్టోపస్, ఎన్ఎస్జీ రక్షణ రంగ సంస్థలను కలుపుతూ నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాల మీదుగా అనాజ్‌పూర్ వరకు రూ.62 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు 80 శాతం పూర్తి కావడంతో నాగన్‌పల్లి, పోల్కంపల్లి, మన్నెగూడ, నెర్రపల్లి గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఓఆర్ఆర్‌ను అనుసంధానం చేస్తూ..

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటవుతున్న ఆదిబట్ల, కొంగరకలాన్, ఎలిమినేడు తదితర గ్రామాలకు ఔటర్ రింగ్ రోడ్డును అనుసంధానం చేస్తూ అనేక రోడ్లను ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే బొంగుళూరు ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఎలిమినేడు వరకు, ఎలిమినేడు నుంచి ఇబ్రహీంపట్నం వరకు వేస్తున్న అతి పెద్ద రోడ్డు పూర్తి కావచ్చింది. ఈ రోడ్డు పూర్తయితే ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఎలిమినేడు వరకు 30 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఎలిమినేడు, మంగల్‌పల్లి, పోచారం, తదితర ప్రాంతాల్లో ఇరుగ్గా ఉన్న వంతెనను కూడా వెడల్పు చేయడంతోపాటు అతి పెద్ద వంతెన నిర్మాణం చేపట్టారు. విజయవాడ జాతీయ రహదారికి చేరుకోడానికి ప్రయాణికులు రాయపోల్, దండుమైలారం మీదుగా తూప్రాన్‌పేట్ వద్ద చేరుకోవచ్చు. నాగన్‌పల్లి, పోల్కంపల్లి మీదుగా కొనసాగుతున్న రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతుండడంతో ప్రయాణం సులభతరంగా మారనుందని ప్రయాణికులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భూముల ధరలకు రెక్కలు
- చెరుకూరి రవీందర్, పోల్కంపల్లి

గతంలో భూముల ధరలు తక్కువగా ఉండేవి. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల భూముల ధరలు కోట్లాది రూపాయలకు చేరుకున్నాయి. ఇబ్రహీంపట్నం నుంచి ఎలిమినేడు వరకు భూముల ధరలు విపరీతంగా పెరుగడంతో ఈ ప్రాంతంలోని రైతులు ఒక్కసారిగా కోటీశ్వరులయ్యారు. తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయని చెప్పిన ఆంధ్ర పాలకులకు ఇది చెంపపెట్టులాంటిది.

సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిది
- పగిడిమర్రి జంగయ్య, నాగన్‌పల్లి

గతంలో అభివృద్ధికి ఏమాత్రం నోచుకోని నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ, సీఎం కేసీఆర్ చల్లని దీవెనతో ఎంతో అభివృద్ధి చెందుతున్నది. ఎలిమినేడులో పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఈ ప్రాంతంలో రోడ్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ రోడ్ల పనులతో భూముల ధరలు రూ.కోట్లలో పలకడంతో ఈ ప్రాంతంలోని రైతులు కోటీశ్వరులుగా మారిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుంది.

అల్లరి

ALLARI

మారిన మార్జాలం!

కథ

ఒక చెట్టుపై పిచ్చుక గూడుకట్టుకొని, తన పిల్లలతో నివాసం ఉన్నది. అదే చెట్టుతొర్రలో ఒక ఉడుత ఉండేది. అవి రెండూ మంచి నేస్తాలు. ఒకరోజు అక్కడికి ఒక పిల్లి వచ్చింది. పిచ్చుక పిల్లలను తినాలని పథకం పన్నింది. ముందుగా ఉడుతతో తియ్యని మాటలు చెబుతూ, స్నేహం చేస్తానని అన్నది. అప్పుడు ఉడుత.. ''నీ స్నేహం గురించి మొదట పిచ్చుకను అడుగు!'' అని చెప్పింది. పిల్లి వెళ్లి పిచ్చుకను అడిగితే.. అది ఒప్పుకోలేదు. పిల్లి మళ్లీ వెళ్లి ఉడుతను బతిమాలింది. ''నేను పిల్లినైనంత మాత్రాన మీకు అపకారం చేస్తానా? కొన్ని రోజులు నాతో స్నేహం చేస్తే మీకే నా గుణం తెలిసిపోతుంది. ఆ తర్వాత నచ్చకుంటే నేనే వెళ్లిపోతాను'' అని అన్నది. ఆ మాటలకు ఉడుత కరిగిపోయింది. పిచ్చుకను సమదాయించి, పిల్లితో స్నేహానికి ఒప్పించింది. తన పథకం ఫలించినందుకు పిల్లి ఎంతో సంతోషించింది. 'పిచ్చుక పిల్లలను ఎప్పుడు తిందామా!?' అని ఎదురుచూస్తూ ఉన్నది. ఇంతలో అక్కడికి ఒక పాము వచ్చి.. పిచ్చుక పిల్లలను తినడానికి చెట్టు ఎక్కబోయింది. ఆ సమయంలో అక్కడ తల్లి పిచ్చుక, ఉడుత లేవు. ఆహారం కోసం బయటికి వెళ్లాయి. అప్పటిదాకా బయట తిరిగి.. అప్పుడే చెట్టు దగ్గరికి వచ్చింది పిల్లి. పిచ్చుక పిల్లల కోసం చెట్టు పైకి ఎక్కుతున్న పామును చూసింది. తన ఆహారం తినేందుకు ప్రయత్నిస్తున్న పాముపై దానికి విపరీతమైన కోపం వచ్చింది. అందుకే, పాముతో బీకరంగా పోరాడింది. దాంతో పాము భయపడి పారిపోయింది. కానీ, పిల్లి మాత్రం గాయపడ్డది. అవి పోట్లాడుకుంటున్నప్పుడే.. పిచ్చుక, ఉడుత అక్కడికి వచ్చాయి. తన పిల్లల కోసం పిల్లి చేసిన ఉపకారాన్ని కొనియాడింది పిచ్చుక. పిల్లిని తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమించమని అడిగింది. పిచ్చుక మాటలకు పిల్లి ఎంతో పొంగిపోయింది. దాని మనసు కరిగి.. తన ప్రవర్తనే మారిపోయింది. 'ఇప్పటి నుంచి మిత్రధర్మం పాటిస్తాను. పిచ్చుక పిల్లలకు అపకారం చేయను' అని మనసులోనే గట్టిగా నిర్ణయించుకున్నది. నాటి నుంచి పిచ్చుక, ఉడుత, వాటి పిల్లలకు ఏ ఆపదా రాకుండా కాపాడుతూ వచ్చింది.

నీతి : మిత్రులకు ఉపకారం చేస్తే.. ఆ స్నేహం మరింత బలపడుతుంది.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య

దారిచూపండి

పైన ఉన్న బుల్లి కుందేలు.. ఆ క్యారెట్లన్నీ తినుకుంటూ, తల్లిని చేరే దారి చూపండి.

కనుక్కోండి

పైన ఉన్న కుక్క బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.

చెప్పుకోండి

1. భారత అత్యున్నత పౌర పురస్కారం ఏది?
2. 'ది లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' ఏ దేశంలో ఉన్నది?
3. కోడిగుడ్డు తెల్లసొనలో ఉండే ప్రొటీన్ ఏది?

విటిర్ ఛ్యాండ్స్

పదప్పట్టి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.
Private
Ex : Rat

టంగ్ ట్విస్టర్స్

Fresh French fried fly fritters.

ఆ పదమేంటో?



ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

జవాబులు : 1. బారాక్ ఒబామా 2. జలియాన్ వాలా బాగ్ 3. CHICKEN

పెద్దల మాట

బలంగా పోరాటం చేయకపోయినా, ధైర్యంగా సవాళ్లను స్వీకరించకపోయినా సగం అపజయం పొందినట్టే.
- నేతాజీ సుభాష్ చంద్రబోస్

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com